రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాలి

జిల్లాలో యువ గళం విజయవంతం చేయాలి: టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సర్వనాశనం అయిన ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందే అని టిడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దేవుని కడప రోడ్డులోని రహమతీయ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి, జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో వేదికపై తేల్చి చెప్పారు. ఆనాడు లక్ష్మీపార్వతి నుండి పార్టీని కాపాడుకోక పోయి ఉంటే ఈనాడు ఎన్టీఆర్ శత జయంతి ఉండేది కాదన్నారు. ప్రపంచ దేశాలలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను నిర్వహించడం తెలుగు ప్రజలు గర్వించదగ్గ విషయమన్నారు. నెల్లూరులో సారా నిషేధానికి అఖిలపక్షంతో కలిసి పోరాటం చేస్తే, ఎన్టీఆర్ వచ్చి తనను అభినందించి నిషేదిస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే మధ్య నిషేధం చేశారని ఆయన గతాన్ని తవ్వి గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే దశలవారీగా మధ్య నిషేధం చేశారా అని ప్రశ్నించారు. రైతు సంక్షేమం కోసం ఏడాదికి రూ.50తో ఉచిత విద్యుత్తును అందించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. 12:00 గంటలు విద్యుత్ అందిస్తానన్న జగన్ ఒక గంట కూడా సక్రమంగా అందివ్వలేదని అన్నారు. దేశం హయాంలో వర్షాలు పడకపోయినా అనంత, కడప, చిత్తూరు ఉద్యాన పంటలకు ట్యాంకర్లతో నీలిచ్చి రైతులను ఆదుకొన్నామన్నారు. డిప్ ఇరిగేషన్ నిలిపివేశారని, రైతుల పట్ల ఈ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ బినామీ గా ఒక ట్రాన్స్ఫార్మర్ నాలుగు లక్షల ఎనిమిది వేలకు బిల్లులు చెల్లింపు చేసుకుంటున్నారని, విశాఖ, విజయవాడ కంపెనీలకు 78 వేల కోట్లు ప్రభుత్వం బాకీ ఉందన్నారు. ఇంటికి వచ్చి మీటర్ రీడింగ్ తీసుకున్నందుకు ఐదు రూపాయల 80 పైసలు అదా నీకి చెల్లిస్తున్నామని అన్నారు. వై ఎస్ వివేకానంద రెడ్డి హత్యలో సంబంధం ఉన్న అవినాష్ రెడ్డి బయట తిరుగుతుంటే, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి లోపల ఉన్నారన్నారు. సి.బి.ఐ అధికారులకు ఏపీలో రక్షణ లేదని, అవినాష్ రెడ్డిని అరెస్టు చేసే ధైర్యం సి.బి.ఐ కి లేదా అని అనుమానాన్ని వ్యక్తపరిచారు రైతు సంక్షేమం తెలుగుదేశం హయాంలోనే జరిగిందన్నారు. సిలికా మైన్స్ 76 మంది లీజు దారుల నుండి జగన్ ప్యాలెస్ కు కమిషన్లు వెళుతున్నాయని, ఒత్తిడి వల్ల లీజు దారులు దూరం అవుతున్నారని, అక్రమాలు వెలికి తీస్తారని ఆయన హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిస్తే 165 సీట్లు ఖాయమన్నారు.

జగన్ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత: బీటెక్ రవి: జగన్ రెడ్డి పాలనపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ఆ వ్యతిరేకత పులివెందులలో కూడా ఉందని, తెలుగుదేశం గెలిచేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఇప్పటినుండి రోజుకు రెండు గంటల సమయాన్ని జగన్ ప్రజా వ్యతిరేక పాలనపై స్థానికంగా ప్రజలకు వివరిస్తే టిడిపి జెండా ఎగురుతుందని కార్యకర్తలకు సూచించారు. పందుల బెడద ఉన్న ప్రాంత పొలాలకు ఫెన్సింగ్ వేసుకొని ఎందుకు వీలు కనిపిస్తే రైతులు రెండు పంటలు పండించుకుంటారని మినీ మహానాడులో తీర్మానం చేసి రాష్ట్ర పార్టీకి పంపాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23న యువ గళం నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో కొనసాగుతుందని, ఏ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగిన జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ రాక్షస పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించక తప్పదని కార్యకర్తలకు బాధ్యతను గుర్తు చేశారు . మహిళా నాయకురాలు లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఈసారి జగన్ కు ఓటు వేస్తే నష్టపోతామని ప్రజలకు విడమరచి చెప్పాలన్నారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్, హరి ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ దత్తపుత్రునిగా ఎన్టీఆర్ కృష్ణా జలాలతో సీమను సస్యశ్యామలం చేయాలని తెలుగు గంగ ప్రాజెక్టులతో పాటు ఆర్టీపిని తెచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఎన్టీఆర్ రాజకీయాల్లో విప్లమాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానించాలని అన్నారు. టిడిపి కార్పొరేటర్ ఉమాదేవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు పరమాన్నంగా ఉపయోగ పడ్డాయని చెప్పారు. నేడు వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలపై రక రకాల పన్నుల భారం వేసి పీల్చి చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. దిశా చట్టం కోడిగుడ్డు చందంగా ఉందన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్న నాయకులను, కార్యకర్తలను సోమిరెడ్డి దృశ్యాలవాలతో వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తమ కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ ప్రభంజనంతో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నారు. శనివారం నగరంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశాన్ని నాశనం చేస్తోందని ఆరోపించారు. మోడీకి దేశ ప్రజల చేతిలో మూడిందన్నారు రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభంజనమే నేడు కర్నాటక గెలుపు అన్నారు.అన్ని రాష్ట్రాలలో అన్ని అసెంబ్లీలు, వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో కూడా అన్ని పార్లమెంటు స్థానాలను కూడా కైవసం చేసుకుని 2024 లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుంచబోతోందన్నారు తప్పకుండా యువనేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం తధ్యమన్నారు. దేశ ప్రజలందరూ ఇందిరమ్మ రాజ్యాన్నే కోరుకుంటున్నారని చెప్పారు. నిన్న కర్ణాటక ఎలక్షన్లో భారీ మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సీఎంగా సిద్ధరామయ్యను డిప్యూటీ సీఎం గా డీకే శివకుమార్ నియమించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణా లో కూడా కర్నాటక ప్రభంజనమే పునరావృతం కాబోతుందని జ్యోష్యం చెప్పారు. తెలంగాణా లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం జరుగుతుందని చెప్పారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు పెనుబాల ఓబులేసు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐస్‌క్రీమ్ పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల : స్థానిక గ్రంధాల యంలో శనివారం విద్యార్థులకు ఐస్క్రీమ్ పంపిణీ చేశారు. వేసవి శిబి రాలు కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన విద్యార్థులు గ్రంధాలయ అధికారి కృష్ణ కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. నీతి కథలు చెప్పడం, పద్యాలు చదివించడం, చిత్రలేఖనం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 50 విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బుల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధి లో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు శనివారం ఎల్ఈడీ బల్బుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ఎల్ఈడి బల్బులు ఉపయోగించడం వలన కలిగే లాభాలు విద్యుత్ వినియోగము తగ్గుట, డబ్బు ఆదా అగుట, తక్కువ ఉష్ణము విడుదలగుట మరియు దీర్ఘకాలం పని చేయుట వంటి విషయాలను వివరించారు. ఎల్ఈడి అనగా లైట్ ఎమిటింగ్ డయోడ్ అని ఇది ఒక రకమైన కండక్టర్ అని, దీనిలోనికి విద్యుత్తును ప్రవహింపచేసినప్పుడు ఫోటోల రూపంలో కాంతి విడుదలవుతుందని వివరించారు. వీటిని వినియోగించుటవలన దేశంలో విలువైన శక్తి వనరులు ఆదావుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం ఓబులరెడ్డి, కంప్యూటర్ అధ్యాపకులు షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శత జయంతి ఉత్సవాలకు తరలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వేంపల్లె: కడప నగరంలోని రహంతీయ పంక్షన్ హాలులో టీడీపీ వైఎస్సార్ కడప జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలకు వేంపల్లె నుంచి టీడీపీ తరుపున రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, పులివెందుల టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, తొండూరు మండల కన్వీనరు శివ మోహన్‌రెడ్డి, ఎల్‌బిఆర్ భాస్కర్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, గోటూరు నాగభూష ణం, మహబూబ్ షరీఫ్, కంచిరెడ్డిలు శనివారం తరలివెళ్లారు. శత జయంతి ఉత్సవాల వల్ల తమకు నూతన ఉత్సాహం నింపినట్లు వారు వెల్లడించారు.

వేంపల్లెలో వైసీపీకి ఝలక్

నేడు టీడీపీలో చేరనున్న జయచంద్రుడు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె ప్రాంతంలో టీడీపీ నాయకులు వైసీపీకి ఝలక్ ఇవ్వనున్నారు. ఒక సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత, ఆలయ మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డి ఆదివారం టీడీపీలో చేరను న్నారు. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి, కడప పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లేల లింగాలరెడ్డిల సమక్షంలో జయంద్రుడు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. వైసీపీలో ఉంటూ పార్టీ కార్యక్రమాల పట్ల క్రియాశీలకంగా వ్యవహరించిన ఈ ప్రాంత ద్వితీయ శ్రేణి నాయకులు జయచంద్రారెడ్డి మనోభావాలను గుర్తించలేదు. తమకు అనుకూలంగా వ్యవహరించిన కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయానని జయచంద్రారెడ్డి మదనపడ్డారు. ఈ విషయం పార్టీ అధినాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో విలువలను లేని పదవులెందుకంటూ నెలక్రితం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం కార్యకర్తల అభీష్టమేరకు ఆయన టీడీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఆదివారం అనుచరవర్గంతో భారీ సంఖ్యలో ఆయన వెంట టీడీపీలో చేరేందుకు రంగం సిద్దంచేసుకున్నారు. దీంతో వేంపల్లె ప్రాంతంలో మంచిపట్టు ఉన్న జయచంద్రారెడ్డి వంటి నాయకులు పార్టీ వీడటం కొంత మైనస్‌గానే ఆ పార్టీ వర్గీయులు పరోక్షంగా అంగీకరిస్తున్నారు. ఏదిఏమైనా వేంపల్లె నుంచి జయచంద్రారెడ్డి టీడీపీలో చేరుతుండటంతో పట్టణంలో కోలాహలం నెలకొనే అవకాశం ఉంది.

నాడునేడు పనులను పరిశీలించిన ఎంఈవో

విశాలాంధ్ర-సిద్దవటం : మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బుగ్గిడివారిపల్లిలో నాడు నేడు పనుల ను సందర్శించారు. స్లాబ్ ఎలక్ట్రిషన్ పనులనుతో పాటు టక్కోలు హరిజనవాడ కూడా ఎంఈఓ సంద ర్శించారు. 11 పాఠశాలలో నాడు నేడు జరుగుతున్నది. లింగంపల్లి అంగన్వాడి సెంటర్‌కు మన పాఠశాల నుండి కేటాయించారు. అన్ని పాఠశాలలో కూడా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల లేబర్ వలన ఆలస్యం జరుగుతున్నది. ఎం.ఇ.ఓ. ఉపాధ్యాయులకు మేస్త్రీలకు పనులు వేగవంతం కావాలని ఒత్తిడి చేస్తున్నారు. కావున 11 స్కూల్లో నాడు నేడు పేస్ 2, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచి పేరు తేవాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నటుడిగా, నిర్మాతగా, దర్శకుడుగా, డిస్ట్రిబ్యూటర్ గా గొప్ప గుర్తింపు సాధించి రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి 9నెలల్లోనే అధికారాన్ని దక్కించుకొని ప్రపంచ రికార్డు సృష్టించి అవినీతి రహిత పాలన అందించిన మహానీయుడు నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని రాజంపేట పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు వీరాంజనేయు లరెడ్డి అన్నారు. శనివారం ఆయన విశాలాంధ్ర తో మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఈ నెల 28 నుంచి జరుగుతాయని ఇంతలోగా ఆయనకు భారతరత్న ప్రకటించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీరామారావు తెలుగుప్రజలకు తెలుగుజాతిని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. మన తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఏసీ గదుల్లోకి బయటకు తెచ్చి ఖాకీ దుస్తులు ధరించి ప్రజాసేవకు అంకితమ య్యాడని రాజకీయాల్లో ఎన్టీఆర్ సృష్టించిన చరిత్ర ఎవరూ సాధించలే రన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిని మనం తెలుగుజాతి ఉన్నంత వరకు గుర్తుంచుకోవాలన్నారు. అలాగే వారి అల్లుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాజకీయాల్లో రాణించి కేంద్రంలో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి మామకు తగ్గ అల్లుడుగా పేరుతెచ్చుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో రోజురోజుకు వైసీపీ అవినీతి, రౌడీయిజం, గుండాయిజం, సైకో పాలన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాజంపేట శాసనసభ నుంచి బత్యాల చెంగల్‌రాయుడును ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. రాజకీయాల్లో విలువలు ఉన్న వ్యక్తి చెంగల్‌రాయుడు అని నాలుగుఏళ్ల నుంచి రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తిరుగుతూ కార్యకర్తలకు అండగా ఉండి భరోసా ఇచ్చిన వ్యక్తి బీసీఆర్ అని బీసీఆర్ నాయకత్వంలో పనిచేయడం మాకు ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు.

రాజన్న భోజనశాలకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో గల మున్సిపల్ పెట్రోల్ బంక్ పక్కలో రాజన్న భోజనానికి 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సౌజన్యంతో రాజన్న భోజనంను జీవితకాలం అందిస్తామని తెలిపారు. వ్యక్తి గతంగా ప్రజలకు అండగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి నిలుస్తున్నారని, నియోజికవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన వారికి కరోనా కష్టకాలంలో అండగా నిలిచారని అన్నారు. పట్టణంలో పేదరికంతో ఎంతోమంది ఉన్నారని, ఎంతో మంది పేదలు అన్నం లేకుండా ఉన్నారని అందువలను పేదలకు ఆహారం అందించాలన్న ఆశయంతో ఈ రాజన్న భోజన శాలను పెట్టడం జరుగుదుందని అన్నారు. మధ్యాహ్నం 12గంటల నుండి 2:30వరకు ఈ భోజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య యాదవ్, వైకాపా యువనాయకుడు ద్వార్శల గురునాథ్ రెడ్డి, పుల్లారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మునిసిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 22వ తేదీన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష అధ్యక్షతన మున్సిపల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11:00 గంటలకు మున్సిపల్ కార్యాలయ సభా భవనం నందు జరిగే ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ మాయనా జాఖియా ఖానం, వైస్ చైర్మన్ లు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొని పలు అభివృద్ధి కార్యమాలపై చర్చిస్తారని తెలిపారు. అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ గంగ ప్రసాద్ కోరారు.

మాజీ ముఖ్యమంత్రులు కాసు, ప్రకాశంలకు నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు కాసు బ్రహ్మానందరెడ్డి, టంగుటూరు ప్రకాశం పంతులకు స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం నివాళులు అర్పించారు. ఆ మేరకు కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నిరాడంబరుడు, నిజాయితీపరుడు, పరిపాలనాదక్షుడు, బీసీల బాంధవుడు బ్రహ్మానందరెడ్డి అని అన్నారు. విద్యా ఉద్యోగాలల్లో బీసీలకు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రకాశం పంతులు కృషి చేశారన్నారు. ప్రకాశం పంతులు కూడా ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేపట్టారని, ఆయన సేవలకు గుర్తింపుగా కృష్ణానదిపై ఆయన పేరిట ప్రకాశం బ్యారేజీ నిర్మించారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వారిరువురి సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రాఘవయ్య, బద్రి, రామకృష్ణ, చెన్నకేశవ, నాగరాజు, నరసింహారెడ్డి, ఉత్తన్న, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా పరిపాలన జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని పార్టీలకు సమాన పరిపాలన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమని సి కి దిన్నె జెడ్పిటిసి సభ్యులు నరేన్ రామానుజన్ రెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన చూసి ఓర్వలేని చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రభుత్వంపై బురద చల్లి కార్యక్రమం చేపడుతున్నా రని దయబెట్టారు. రాష్ట్రంలో ప్రజలందరికీ సొంతిల్లు ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదు అన్న ఉద్దేశంతోనే అందరికీ ఇల్లు కార్యక్రమం చేపట్టారని తెలిపారు చంద్రబాబు మాత్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు సేవ చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ అధికారంలోకి జగన్మోహన్ రెడ్డి వస్తారని జోస్యం చెప్పారు.రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలపై ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆయన కుమారుడు లోకేష్ ఇద్దరు పనికట్టుకొని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడం సరికాదన్నారు. ప్రజలకు ఏదైనా చేతనైతే సహాయం చేయాలి కానీ సహాయం చేసే వారి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, వీరపునాయునిపల్లి ఎంపీపీ రఘునాథరెడ్డి (దేవుడు), కొప్పర్తి లక్ష్మ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ సెంటర్‌తో డిపాజిట్ చేయవచ్చు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందున శనివారం నగర పంచాయతీ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కమలాపురం నగర చైర్మన్ మోపురి మేరీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఆర్ యొక్క ఉపయోగాలపై మాట్లాడుతూ నగర ప్రజలు నివాసంలో ఉన్నటువంటి పాత వస్తువులు అనగా బట్టలు చెప్పులు పాత సైకిళ్ళు మంచాలు కుర్చీలు కంప్యూటర్లు సెల్ ఫోన్ ఇతర పాత వస్తువులను ఆర్‌ఆర్ ఆర్ సెంటర్ తో డిపాజిట్ చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆ వస్తువులు మరల ఎవరికైనా ఉపయోగపడినప్పుడు తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. అంతకుముందే ఆర్ ఆర్ ఆర్ పై నగరంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ ఎం రాజశేఖర్ శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ షఫీ ఉల్లా జూనియర్ అసిస్టెంట్ వి రాము, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : కేరళలోని త్రివేంద్రంలో జూన్ నెల 1, 2, 3, 4 తేదీలలో జరగబోతున్న భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి జి.విజయ మారుతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 10 గంటల నుండి 1వరకు కడప ఐఏఎల్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల న్యాయవాదుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌మారుతి రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరగబోతున్న జాతీయ మహాసభలకు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారని అదేవిధంగా ఉపరాష్ట్రపతి కూడా సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారని వారు అన్నారు. భారత్ న్యాయవాదుల సంఘం న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకుని రావడానికి కృషి చేసిందని ఇప్పటికే న్యాయవాదుల పరిరక్షణ కోసం ఏర్పాటు కాబోతున్న ప్రత్యేక చట్టం పార్లమెంటులో కూడా ఆమోదింప చేయడానికి తీవ్రమైన కృషి చేస్తున్నదని వారన్నారు. కేరళ రాష్ట్రంలో లాగా న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్ 15 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలను కేటాయించి కాలనీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవా దులపై పోలీసులు చేస్తున్న వేధింపులు దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాద వృత్తిలో నిలదొక్కుకోవడానికి సుమారుగా 5 సంవత్సరాలు పడుతుంది అని అంతవరకు జూనియర్ న్యాయవాదులకు అన్ని విధాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందించాలని ఐఏఎల్ ఉమ్మడి జిల్లాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప పట్టణ ప్రధాన కార్యదర్శి అనిత, ఉమ్మడి జిల్లాల సహాయ కార్యదర్శి మిఠాయిగిరి ఖాదర్‌బాషా, ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు పవన్ కుమార్ రెడ్డి, గురురాజా, నిరంజన్, ఉత్తేజ్ కుమార్, రెడ్డి నరసింహ ఏఎస్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్-2023 ఫలితాలలో "విశ్వం" సంచలన విజయం

విశాలాంధ్ర బ్యూరో-కడప: తిరుపతిలోని వరదరాజానగర్ లోని విశ్వం విద్యా సంస్థల నందు 2023వ సంవత్స రం పాలి టెక్నిక్ ఎంట్రెన్స్ కు శిక్షణ పొందిన విద్యార్థులు 100 శాతం అర్హత సాధించడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. ఏ.చరిత శ్రీ(4981920) 119/120 మార్కులతో జిల్ల స్థాయి ప్రథమ ర్యాంకు, ఎం.సంజన రెడ్డి (6121254) 117/120 మార్కులతో జిల్ల స్థాయి ద్వితీయ ర్యాంకు, పీ.మొహమ్మద్ తాలిబ్(5361075) 113/120 మార్కులతో జిల్ల స్థాయి తృతీయా ర్యాంకు లతో పాటు ఎం.భువనేశ్వర్ రెడ్డి 104/ 120 మార్కులు, ఎస్.వెంకట ముకేష్ 100 మార్కులు, కే.లక్ష్మణ్ వర్మా,సి.శ్రావణి, ఈ.దివ్యా, జీ.లహరి, బీ.భువనేశ్వరి, బీ.సిద్దార్థ, తనూజా,భాను ప్రకాష్,మహిదర్, దీక్షిత, నరసింహ తదితరులు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారు, సబ్జెక్టుల వారీగా మాథ్స్ లో 50/50,ఫిజిక్స్ లో 40/40 మరియు కెమిస్ట్రీ లో 30/30 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. విశ్వం విద్యా సంస్థల అధి నేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్. విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడు తూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థుల కు రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయి తీగా మారిందన్నారు. స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

దోపిడీ సంఘటనపై కడప రైల్వే డిఎస్పి పరిశీలన

విశాలాంధ్ర కమలాపురం : తిరుపతి- గుం టూరు రైల్లో శుక్రవారం జరిగిన దోపిడీ సంఘ టనపై కడప రైల్వే డిఎస్పి షేక్ చాను దోపిడీ స్థలాన్ని పరిశీలన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి, గుంటూరు రైల్లో మహిళల మెడలో నుండి బంగారు నగలు లాక్కెల్లడం జరిగిందన్నారు. అయితే ఎంతమంది ఈ సంఘటనలో ఉన్నారో తెలియలేదని అయితే ఆరు నుండి పదిమంది ఉండవచ్చన్నారు. మూడు భోగిల లో ప్రయాణికులపై మహిళా ప్రయాణికుల నగలను లాక్కెళ్ళడం జరిగిందన్నారు. అయితే సుబ్బారెడ్డి అనే ప్రయాణికుడు ప్రతిఘటించడంతో ఆయనను రాళ్లతో గాయపరచారన్నారు. రైల్లో జరిగిన దొంగతనంలో ముగ్గురు మహిళల నుండి 94 గ్రాముల బంగారు అపహరణకు గురి అయినట్లు గుర్తించామన్నారు. శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన ప్రయాణికులు ట్రైన్ టీటీకి తెలిపారని ఆయన ద్వారా మాకు సమాచారం రావడం జరిగిందన్నారు. వెంటనే జరిగిన సంఘటనపై పోలీసు జాగిలాలతో రావడం జరిగిందన్నారు. విచారణలో తగిన చర్యలు ముమ్మరం చేశామన్నారు. వీలైనంత త్వరలో దొంగలను గుర్తిస్తామన్నారు.

ఆనందోత్సాహాలతో సమ్మర్ క్యాంపు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గ్రంథాలయ ములో ఈ నెల 8 నుండి నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొంటున్నట్లు గ్రంథాలయ అధికారి ఆఫ్రిద్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ తెలిపారు. శనివారం విద్యార్థులకు చదరంగం, లుడో, బిజినెస్ మెన్, కథల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన మోక్షిత, ఆలియా, అమన్ తదితర విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపేందుకు, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతీ వారం వివిధ రకాల పోటీలు నిర్వహించి దాతల సహకారంతో బహుమతులు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని వినోదంతో పాటు విజ్ఞాన వంతులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రామాలయానికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర - మైదుకూరు: మైదుకూరు మండలం బసవాపురం గ్రామంలో రామాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ప్రకటించిన మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఆ మొత్తాన్ని పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బసవాపురం గ్రామ ప్రజలకి అందజేసిన రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు రామ చంద్ర నాయుడు మరియు మిల్లు శీను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు మరియూ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్పీ ప్రేరణాకుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వేసవి కాలం ప్రారంభమైన తరుణంలో ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదాచారులు, పట్టణ ప్రజలు, ఆటోడ్రైవర్లు, చిరు వ్యాపా రుల దాహం తీర్చేందుకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పట్టణంలో ఏఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఏఎస్పీ ప్రేరణా కుమార్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో సామాన్య ప్రజలు, పాదాచారులు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసులు సేవాధృక్పధంతో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజారెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెద్దముడియం : జనం గుండెల్లో సుస్థిర స్థానం పొందడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, నాయకుల తో కలిసి నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అనంతరం వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఎస్సీ కాలనీ వాసులు తదితర సమ స్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో సంబంధిత అధికారులను పిలిచి సమస్యలను పరిష్కరిం చాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబద్దపు హామీలతో ప్రజలను మళ్లీ వంచిస్తున్న చంద్రబాబునాయుడును ప్రజలు నమ్మరన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

పఠనంతోనే జ్ఞానాభివృద్ధి

విశాలాంధ్ర-పెద్దముడియం : పుస్తకాల పఠనం విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి తోడ్పడుతుందని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాసులు, లైబ్రరీయన్ జింకా చంద్రశేఖర్లు తెలిపారు. గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణతో పాటు నీతి పద్యాల పఠనం, ప్రముఖుల జీవితచరిత్రలు తదితర వాటిపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలతో పాటు గ్రంథాలయానికి కనీసం వారంలో మూడు రోజుల్లో మూడు గంటల సమయం కేటాయించాలన్నారు. గ్రంథాలయంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధిం చిన పరీక్షల మెటీరియల్, విద్యార్థులకు వివిధ పోటీలకు సరిపడ్డ పుస్తకాలు కూడా తమ వద్ద ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ, పాఠకులు పాల్గొన్నారు.

రెగ్యులర్‌గా సదరన్ క్యాంపు నిర్వహించాలి

విశాలాంధ్ర-పెద్దముడియం : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రతి సోమవారం సదరన్ క్యాంపును నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు శివనారాయణ తెలిపారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు వారాలుగా సదరన్ క్యాంపు నిర్వహిం చడంలేదన్నారు. ఈ విషయం తెలియని వికలాంగులు అక్కడికి ఖర్చుపెట్టుకుని వస్తే డాక్టర్ లేరంటూ సిబ్బంది చెబుతున్నారన్నారు. సదరన్ క్యాంపులకు సంబంధించిన వైద్యులు ప్రతి సోమవారం హాజరయ్యేవిధంగా ఉన్నతాధికారు లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకృష్ణమందిరం సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. వేదపండితుల సమక్షంలో పూజా క్రతువులు నిర్వహించారు. ఇక్కడ కోటి రూ.50లక్షల వ్యయంతో నూతన భవన సముదాయం చేపట్టనున్నారు. వీలైనంత త్వరలో నిర్దేశిత గడువులోపు భవన నిర్మాణాలను పూర్తయ్యేలా కృషి చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, ఆర్డీవో వెంకటేసులు, ఆర్అండ్ ఈఈ సిద్దారెడ్డి, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి వేంపల్లె మండలం చింతలమడుగుపల్లికి చెందిన నల్లమేకల కృష్ణయ్య, భార్య లక్ష్మిదేవి కుటుంబ సభ్యులు కలిసి రూ.50116లు విరాళం ప్రకటించారు. ఆ మేరకు మొత్తాన్ని శనివారం గండిక్షేత్రంలో ఈవో ముకుందరెడ్డికి అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి చిత్రపటం అందజేశారు.విరాళాల కౌంటరు ద్వారా శనివారం సుమారు లక్ష రూపాయల పైచిలుకు మొత్తం వచ్చినట్లు ముకుందరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర- పులివెందుల : పులి వెందుల - కడప మార్గంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యా యి. ఈ మార్గంలో పులి వెందుల నుంచి బెస్తవారిపల్లె అనగా మెడికల్ కళాశాల మీదుగా రోడ్డును సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం కదిరికి వెళ్లే ఉన్న రహ దారి తరహాలోనే ఇటు వైపు పులివెందుల - కడప వెళ్లే మార్గం లో తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు వెల్లడించారు. ఇది వరకు ఎల్ఈడీ వెలుగులు అందుబాటు లోకి వచ్చాయి. ఇదే తరహాలోనే ఇక్కడ కూడా వెలుగులు జిగేల్ మనేలా అధికారులు కృషి చేస్తున్నారు.

ఆశ్రమంలో ఎన్‌టిఆర్ బర్త్‌డే

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో శనివా రం జూనియర్ ఎన్‌టీఆర్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భం గా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్‌టీఆర్ నిండునూరే ళ్ల ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్, అభిమానులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులపై దాడి అమానుషం

విశాలాంధ్ర - చెన్నూరు : కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఏబీఎన్, హెచ్ఎం టీవీ ప్రతినిధులపై వైసీపీ నాయకులు, రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ తన కడుపాత్రం కోసం ఉద్యోగ నిర్వహణ లో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ రౌడీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు భద్రత కల్పించాలి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా స్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారు. ప్రజలు ఈ విషయం పైన పెద్ద ఎత్తున చర్చించి పత్రికలు.. మీడియా కు అండ గా ఉండాలని కోరారు.జగన్ మోహన్ రెడ్డి తన భాద్యతను విస్మరించి పనిచేస్తు న్నారన్నారు. జరుగుతున్న వాటిని కవర్ చేస్తున్న వారిని ఎల్లో మీడియా అంటూ వారిపై దాడి చేస్తున్నారు నిజాలు చెప్పడం తప్పా అని ప్రశ్నించారు.దాడికి పాల్ప డిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలి.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెం దుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివా రం సాంస్కృతిక ప్రదర్శ నలు ఏర్పాటు చేయ ను న్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాయం త్రం 5.30నుంచి రాత్రి 8గంటల వరకు మదనపల్లి సూర్య డ్యాన్స్ అకాడమీ వారి డ్యాన్స్ మాస్టర్ సూర్య ఆధ్వర్యంలో జానపద, క్లాసికల్, వెటర్న్ నాట్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా వేలూరు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల : కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అంతకు ముందు విజయా హోమ్స్ లోని శ్రీనివారెడ్డి ఇంటికి ఆ పార్టీ శ్రేణులు వెళ్లారు. అక్కడ ఆయన్ను సన్మానించి భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదిం చాలని వారు శ్రీనివాస రెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో లింగాల, వేముల, తొండూరు, పులివెందుల మండల, రూరల్ అధ్యక్షులు వేలూరు మనోహర్‌రెడ్డి, మహీంద్ర, మధు, తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేదం అమలు చేయండి: అప్

విశాలాంధ్ర-వేంపల్లె: ఎన్నికలకు ముందు ప్రతిపక్షనేతగా జగన్ ఇచ్చిన హామీలల్లో మద్య పాన నిషేదం అమలు చేయాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటరు రహంతుల్లా, కో కన్వీనరు దాదాపీర్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్ర విచిత్రపేర్లతో కల్తీమద్యాన్ని 60-70 రూపాయలు అమ్మాలిసిన మద్యాన్ని రూ. 250ల నుంచి రూ.200ల వరకు విక్ర యిస్తూ ప్రజాజీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మీ మాటలునమ్మి మీకు ఓటువేసినపాపానికి అక్క చెల్లెమ్మలకు అవ్వతాతలకు కటిక చీకటిని మిగిలి స్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా యువత చెడువ్యసనాలకు దీరితీ స్తోందంటే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉందన్నారు. కొన్ని ప్రాంతా లల్లో మద్యం ప్రియులు పుస్తెలు సైతం తాకట్టు పెట్టి మద్యపానానికి బానిసల య్యారన్నారు. పేదలకు మేలు చేస్తానంటే ఇదే అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా మద్యం నిషేదం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే.. పలు రకాల ఉచిత శిక్షణా కార్యక్రమాలకు.. జిల్లాలోని నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు.. నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "డిడియుజికేవై" పథకం ద్వారా "సీడప్" సౌజన్యంతో కడప, ప్రకాశం, కర్నూల్, అనంతపురం, జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు నాలుగు నెలల కాలవ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్ నేర్పించబడునని.. శిక్షణ సమయంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించబడునన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ : 7013665112, 9059160549 నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

ఎంపీ బ్రజభూషణ్ శరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : మహిళా మల్లయోధుల లైంగిక వేధింపుల కేసులు నిందితుడైన ఎంపి బ్రజభూషణ్ శరణ్ సింగ్ మరియు పోస్ట్ చట్టాల కింద చర్య తీసుకోవాలని కడప జిల్లా సమితి కలెక్టర్ కి సమర్పించడం అయినది. ఎంపీ ప్రజా భూషణ్ శరత్ సింగ్ ను తక్షణం అరెస్టు చేయాలి మరియు పార్లమెంట్ సభ్యునిగా ఉన్న అతనిని సస్పెన్షన్ చేయాలి రజభూషణ్ శరన్ సింగ్ ను భారత మల్ల యోధుల సంఘం అధ్యక్ష పదవి నుండి తొలగించాలి మరియు అతనిపై వచ్చిన ఫిర్యాదులపై న్యాయ విచారణ జరిపి మరియు సమయానుకూలంగా శాస్త్రీయమైన న్యాయము జరిపి ఆ తర్వాత చార్జీ టు మరియు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా న్యాయవిచారణ చేపట్టాలి పి ఓ ఎస్ హెచ్ మరియు పిఓసిఎస్ఓ చట్టాలను సక్రమంగా మరియు ప్రభావంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను అత్యవసరంగా తీసుకోవాలి మరియు యంత్రాంగాలను రూపొందిం చాలి మహిళా మల యోధులకు న్యాయం చేయాలని కోరుతూ మీ నుండి తక్షణ సహాయ సహాయం సానుకూల జోక్యాన్ని ఆశిస్తున్నాము అని ప్రధానమంత్రి గారికి వ్రాసి నా మెమొండము కడప జిల్లా కలెక్టర్‌కి సమర్పించి ప్రధానమంత్రి కి పంపాలని కోరాము. కలెక్టర్ ఎండార్స్ చేశారు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సి బషీరునిసా నాయకురాలు మున్ని బిబి ఎస్ మున్ని బేగం తదితరులు పాల్గొన్నారు.

రూబిక్స్ క్యూబ్ ప్లే చేయడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్ర గ్రంథాలయంలో జరుగుచున్న వేసవి శిక్షణా శిబిరం 13వ రోజున రూబిక్స్ క్యూబ్ ప్లే చేయడం ఎలాగో విద్యార్థులకు యల్. శ్రీచరణ్ నరశింహ తెలిపారు. రూబిక్స్ క్యూబ్ ప్లే చేయడం వల్ల అభిజ్ఞా శక్తికి పెంచుతుంది, జ్ఞాపక శక్తి మెరుగుపరుస్తుందని, నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.మెదడు, చేతి, కంటి మధ్య సమన్వయం రిఫ్లెక్స్‌ను మెరుగు పరుస్తుంది, మనలో ఆత్మ విశ్వాసాని కుడా కలిగిస్తుందని విద్యార్థులకు తెలిపారు. నిత్య జీవితంలో సామాన్య శాస్త్రంలో కాంతి నియమాల గురించి వాటి లక్షణాల గురించి పిజికల్ సైన్సు టీచర్ రవికుమార్ వివరించారు. ఆప్టికల్ ఫైబర్స్ ద్వార సంపూర్ణ పరావర్తనం వలన మానవుని అంతర్గత భాగాలు గుండె, కాలేయం పనితీరును తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, సత్యవతి, కథలు లైబ్రేరియన్ జేమ్స్, క్రాఫ్ట్ రంగనాయకులు, డ్రాయింగ్ చంద్ర శేకర్ డాన్స్ మాస్టర్ నరసింహ విద్యార్థులకు శిక్షణా ఇస్తున్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్, సురేష్, సుబ్రమణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, సిబ్బంది శ్రీనివాసులు, రామ్ ప్రతాప్, నాగలక్ష్మి, సుబ్బమ్మ, హరి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

యర్రగుంట్లలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణివనం సచివాలయం ప్రాంగణంలో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) కేంద్రాన్ని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇళ్ల వద్దకు వచ్చే చెత్తసేకర ణ వాహనదారులకు తిరిగి ఉపయోగించుకునే వస్తువులను అందజేసిన పక్షంలో వాటిని తిరిగి వినియోగంలోకి ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాల్‌మెంట్ ఏఈ సందీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, సచివాలయాల శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇరువురు ఆణిముత్యాలుగా ఎంపిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థినీలు ప్రభుత్వం ప్రకటించిన జగనన్న ఆణిముత్యాల అవార్డుకు ఎంపిక య్యారు. గత మార్చిలో జరిగిన పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన మెహబూబా (బైపీసీ) అలాగే కేశవప్రియ (ఎంపీసీ) ఈ అవార్డుకు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ నెల 25వ తేదీన స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించడంతో పాటు విద్యార్థులకు రూ.15వేల వంతున అవార్డు కింద నగదు ప్రోత్సాహక బహుమతిగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో నాలుగు బహుమతులు దక్కగా అందులో రెండు బహుమతులు తమ కళాశాలకు దక్కడం పట్ల ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయం జ్ఞాననిధి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : గ్రంథాలయం జ్ఞాన నిధి అని తద్వారా తెలివితేటలతో పాటు ప్రపంచ జ్ఞానం వస్తుందని ప్రతి ఒక్కరు లైబ్రరీకి వెళ్లే విధంగా అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ నిర్వాహకుల ఎం.సుధాకర్ అన్నారు. శనివారం సమ్మర్‌క్యాంపులో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు దేశనాయకుల పుస్తకాలు, నీతికథలు చదివించారు. పాటలు, డ్యాన్స్‌లు, ఆటలు ఆడించారు. ఈ వేసవిలో పిల్లలు ఎండలకు తిరగకుండా గ్రంథాలయంలోనే ఉండేలా కృషి చేశామని దీంతో పిల్లలందరు గ్రంథాలయాలకు వస్తున్నారన్నారు.

తిరుపతి-గుంటూరు రైల్లో దొంగల భీభత్సం

దొంగల ఆచూకీ కొరకు గాలింపు చర్యలు



విశాలాంధ్ర - కమలాపురం : తిరుపతి నుంచి గుంటూరుకు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైల్లో శుక్రవారం అర్ధరాత్రి దోపిడి దొంగలు బీభత్సం సృష్టిం చారు. తిరుపతిలో 7-30గంటలకు బయలు దేరాల్సిన రైలు గంట ఆలస్యంగా బయలు దేరింది. కమలాపురం,యర్రగుంట్ల మార్గ మధ్యలో సి.గోపులాపురం వద్ద రైల్వే ట్రాక్ మరమ్మతులు జరుగుతున్నాయి. కమలాపురం రైల్వే స్టేషన్ దాటిన అనంతరం అర్ధరాత్రి రైలు ఎరగుడిపాడు వద్ద ఆగింది.ఇంతలో 20 నుండి 25 మంది వరకు దుండగులు ఒక్కసారిగా వచ్చి యస్1 నుండి యస్6 వరకు కిటికీ పక్కన ఉన్న మహిళల మెడలలో నుంచి బంగారు ఆభరణాలు లాక్కొని పారిపోయారు. అయితే ఉలిక్కి పడిన ప్రయాణీకులు దొంగలను ప్రతిఘటించారు. దీంతో దొంగలు దాడి చేశారు. అనంతరం ప్రయాణికులు ఎర్రగుంట్ల నుండి ప్రొద్దుటూరు కెళ్ళి పిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. అదేవిధంగా శనివారం తెల్లవారుజామున నుండి రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగల ఆచూకీ కొరకు గాలింపు చర్యలు ప్రారంభించారు. తిరుపతి-గుంటూరు రైల్లో జరిగిన దోపిడీ సంఘటనకు సంబంధించిన దొంగల ఆచూకీ గుర్తించడానికి కడప డీఎస్పీ యస్.యం.డి. షరీఫ్ పర్యవేక్షణలో పోలీసులు జాగిలాలతో రంగంలోకి దిగారు. పరసర ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా కడప రైల్వే డియస్పి షేక్ చాను సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. కమలాపురం సిఐ సత్య బాబు, యస్ఐ చిన్న పెద్దయ్య పాల్గొన్నారు.

పేద బడుగు బలహీన వర్గాలకు వెన్నండి ఉన్న వ్యక్తి ఎన్టీఆర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నందమూరి తారక రామారావు సినీ పరిశ్రమలో తిరుగులేని నాయకుడిగా ఎదిగి పేద బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల వెంట ఉండి ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని టిడిపి బీసీ నాయకులు గోవిందు సుబ్బయ్య అన్నారు. శనివారం మినీ మహానాడు ప్రాంగణంలో మీడియాతో ఆయన మాట్లాడు తూ పేద ప్రజల సేవకే జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో మొట్ట మొదటిసారిగా సంక్షేమాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి పక్కా గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప కలెక్టరేట్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో వెంటనే వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. భార్యా భర్తలు ఇద్దరూ వికలాంగులు అయితే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. వికలాంగులకు తొలగించిన పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వివాహం చేసుకున్న వికలాంగుడు చనిపోతే ఆ కుటుంబాన్ని ఐదు లక్షల బీమా వర్తింపచేయాలన్నారు. చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ ధర్నాలో వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు మాతయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డయ్య, మహిళా అధ్యక్షురాలు లలిత, నగర అధ్యక్షుడు ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి నాగయ్య, అంజి, రంగారెడ్డి, సర్సారెడ్డి, నారాయణమ్మ, గంగాధర్, సుబ్బరాయుడు, ఓబయ్య తదిరులు పాల్గొన్నారు.

నేడు చర్మవ్యాధి నిపుణుల రాక

విశాలాంధ్ర-పులివెందుల : పులివెందుల పట్టణానికి ఆదివారం చర్మవ్యాధి నిపుణులు విచ్చేస్తున్నట్లు దినేష్‌నర్సింగ్‌హోమ్ డాక్టరు దినేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మెదడు, వెన్నముక, నరాలు తదితర వ్యాధులకు న్యూరో సర్జన్, డాక్టర్ క్రాంతికుమార్, చర్మ వ్యాధులకు డాక్టరు సౌజన్యలు వస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 99631701 77 సెల్ నంబరును సంప్రదించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

తాగునీటి ఫిర్యాదుపై ఈఓపీఆర్‌డి పరిశీలన

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేట బేల్దారివీధిలో ఇండ్ల వెనకాల ఓవర్ హెడ్ ట్యాంకు వున్నా అక్కడున్న ఆరు గృహాలకు గత వారం రోజులుగా కుళాయిలకు నీరు రావడం లేదు. నీరు రావడం లేదన్న విషయాన్ని గత వారం రోజులుగా స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం ఎట్టకేలకు ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్ పరిశీలించారు. పైపులు లీకేజీలు, పైపులు డ్యామేజ్ ఉండి ఉండవచ్చునని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి రోడ్డును త్రవ్వించి పైప్ లైన్ డ్యామేజ్ ఉన్నట్లయితే సరి చేస్తామని ఆయన తెలిపారు.

చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని కూలూరు గ్రామం ఎస్సీ కాలనీలో చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి రూ.10లక్షలు విరాళం అందచేశారు. శనివారం రాజుపాళెం మండలం కూలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తమకు చర్చి లేదని చర్చి నిర్మాణం కోసం సహకారం అందిం చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే చర్చి నిర్మాణానికి రూ.10లక్షల రాజుపాళెం మండల కన్వీనర్ నారా యణ రెడ్డి సమక్షంలో నగదును అందచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంత వాసులకు చర్చి నిర్మాణం కోసం ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షలు అందచేస్తు న్నామని తెలిపారు. అలాగే వచ్చేనెల జూలై 6వ తేది చర్చి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యే 4వేల మందికి భోజనానికి అయ్యే ఖర్చు రూ.3లక్షలు కూడ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండల ఉప అధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, జీరెడ్డి అంజనీకుమారి, గోవర్ధన్‌రెడ్డి, కూలూరు సర్పంచ్ శ్రీధర్, రాజుపాళెం మండల ఇంచార్జ్ గుద్దేటి రాజారాంరెడ్డి, రాజుపాళెం మండల సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, కూలూరు గ్రామ చర్చి సంఘం పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

విశాలాంధ్ర-సిద్దవటం : కడప నగరంలోని శాటిలైట్ సిటీకి చెందిన హరీష్ తన చెల్లెలు హరిణితో కలిసి భాకరాపేట వైపు నుంచి కడపకు ద్విచక్ర వాహనంలో వెళ్తూ ఉన్నట్టుండి జేఎంజే కళాశాల వద్ద కింద పడిపోయింది. కింద పడ్డ యువతిని నీరు తాపించి పైకి లేపే ప్రయత్నం చెయ్యగా ఆమె మళ్ళీ కింద పడిపోయింది. చెక్ పోస్టు వద్ద నున్న అటవీ శాఖ సిబ్బంది హుటాహుటిన వెళ్లి కింద పడ్డ యువతిని ఆ సమయానికి అటుగా వెళున్న 108 వాహనంలో ఆమెను 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా తుంగా దంపతుల పెళ్లిరోజు వేడుక

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సి లర్, వైసీపీ సీని యర్ నాయకు లు, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకట రామిరెడ్డి, అమృత దంపతుల పెళ్లిరోజు వేడుక శనివారం ఘనం గా జరిగింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బంధుమిత్రాదుల సమక్షంలో ఈ వేడుక కన్నుల పండువలా జరిగింది. సమ్మర్ క్యాంపులో భాగంగా గత రెండు రోజుల క్రితం తుంగా బంధు వర్గం, స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లారు. విహార యాత్రలో ఉన్న తుంగా దంపతులకు పెళ్లిరోజును పురస్కరించుకొని బంధు వులు, స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కేక్ కట్ చేసిన తుంగా దంపతులు తమ సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా విహారయాత్రలో తమతో పాటు ఉన్న వారందరికీ ఘనమైన విందును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా సోషల్‌మీడియా ద్వారా కూడా వారికి పెద్ద ఎత్తున వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, తుంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎల్‌జీఆర్ బాబు, జయరామకృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, విష్ణుకుమార్ రెడ్డి, గణేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూరి, విజయభాస్కర్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా




పోలీస్ చెక్‌పోస్టును ఢీకొన్న ప్రైవేట్ బస్సు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్పోస్ట్ ప్రహరీ గోడను శనివారం ఉదయం విఆర్‌సిఆర్ ప్రైవేట్ బస్సు బ్రేక్ ఫెయిల్ అయ్యి ఢీకొన్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు యువరాలు ఇలా ఉన్నాయి. కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న వీఆర్‌సిఆర్ ప్రైవేట్ బస్సు మార్గమధ్యలోకి రాగానే రామపురం మండలం కొత్త రోడ్డు నారాయణపురం పోలీస్ చెక్ పోస్ట్ వద్దకు రాగానే బస్సుకు బ్రేక్ ఫెయిల్ అయ్యి పోలీస్ చెక్ పోస్ట్ పహాని గోడకు ఢీకొంది. ప్రమాదం తప్పడంతో డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. బస్సును రామాపురం పోలీస్ స్టేషన్లో పెట్టినట్టు ఆయన తెలిపారు.

ప్రాంగణ ఎంపికలో విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు : యం జె అర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఒక్నాలజీలో ప్రాంగణ ఎంపికలో నలుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తెలిపారు.పీలేరు పట్టణంలోని యం జె అర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెకనాలజీలో "ఇందిలో పాస్ట్", బెంగళూరు,హెచ్ ఏ సుజయ్ మరియు అతని బృందం ఆధ్వర్యంలో 132 మంది విద్యార్థులు హాజరుకాగా రాత పరీక్షల్లో 28 మంది అర్హత సాధించగా, గ్రూప్ డిస్కషన్ మరియు హెచ్ అర్ ఇంటరోల్లో 04 మంది ఉద్యోగానికి ఎ.పిక అయ్యారు. ఉద్యోగాలకు ఎంపిక అయిన విద్యార్థులకు సంవత్సరా నికి రూ 2.8 లక్షల వేతనం అందుతుందన్నారు. ఉద్యోగాలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మెన్ ఎంపీ.అవినాష్ కుమార్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఇంచార్జీ మధులిక, సురేష్, సురేంద్ర. పాల్గొన్నారు.

సమస్యలు వస్తే నా దృష్టికి తెండి :సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు : సమస్యలు వస్తే నా దృష్టికి తేవాలని పీలేరు -సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. శనివారం ఆయన పలు వార్డులలో పర్యటించి సమస్య లు తెలుకొని అప్పటికప్పుడే పరిష్కరించారు. ఈ నేపథ్యంలో కోటపల్లె లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ పని తీరును పరిశీలించి ప్రజలతో మమేకమయ్యారు అనంతరం డ్రైనేజీల క్లియరింగ్‌ను పరిశీలించారు.అర్ టీ సి నల్లగుట్ట వద్ద హెచ్చీప్ పైపు మరమ్మతులు చేసామని తెలిపారు. అలాగే ఎల్ బి ఎస్ రోడ్డు వద్ద పడిపోయిన చెట్టు కొమ్మను తొలగించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసాద్ రెడ్డి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్,బిల్ కలెక్టర్ ఎంపీటీకే నరసింహా రెడ్డి,వార్డు సభ్యులు మల్లికార్జున్ రెడ్డి,అభిద్,సచిన్ ఏ కదర్ బాసా పాల్గొన్నారు.

ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ కాలేజీలో 2023- 24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రేఖ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఈసి కోర్సుల్లో ప్రవేశం కొరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని పూర్తి చేసిన దరఖాస్తులు కళాశాలలో అప్పగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు రు.150, ఓసి, బీసీ ఈడబ్ల్యుసి విద్యార్థులు 200 రూపాయలు నిర్ణీత రుసుముతో చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన పది విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 10వ తరగతి మార్కులు ఆధారంగా ఇంటర్మీడియట్‌లో ప్రవేశం ఉంటుందని ఆమె తెలిపారు.

అట్టహాసంగా తాడు లాగుడు పోటీలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ జీకే రాచపల్లి సమీపంలో వెలసిన మడితేటమ్మ చిన్నకమ్మ పెద్దక్కమ్మ తిరుణాలలో భాగంగా ఉదయం నుండి పూజలు, హెూమాలు, తిరుణాల మహెూత్స వంలో భాగంగా తాడు లాగుడు పోటీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా బివిఎల్ నరసింహారెడ్డి కృష్ణమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి శివారెడ్డి టాస్ వేసి తాడులగులు పోటీలను ప్రారంభించారు. పోటాపోటీగా 16 టీములు హెూరా హెూరీగా పాల్గొన్నాయి. సుండుపల్లె టీం రాయవరం టీం ఫైనల్ కి చేరుకోగా సుండుపల్లె పవర్ జిమ్ టీం సభ్యులు మొదటి బహుమతిగా రెండు పొట్టేండ్లు కైవసం చేసుకున్నారు. రెండోవ బహుమతిగా రాయవరం టీం ఒక పొట్టేలును కైవసం చేసుకున్నారు. నిర్వాహకులు వ్యాయామ అధ్యాపకులు నాగార్జున పాల్గొన్నారు.

పాలీసెట్ లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన వేదశ్రీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల ఫలితాలలో రాయచోటి పట్టణానికి చెందిన ఏ.వేదశ్రీ అన్నమయ్య జిల్లా మొదటి రాయుడు సాధించింది కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన వేదశ్రీ 112/120 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 241వ ర్యాంకు సాధించింది అన్నారు. జిల్లా మొదటి ర్యాంకు సాధించిన వేదశ్రీ ఎందుకు కారుకులైన అధ్యాపక సిబ్బందిని ఆయన అభినందించారు.

ఘనంగా పంజం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి 61 వ జన్మదిన వేడుకలు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కెక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. వైసిపి ప్రముఖ నాయకులు డైనమిక్ లీడర్ వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి సుకుమార్ రెడ్డి కి శాలువాకప్పి పూలమాలవేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కొంత మంది పూలబొకేలు అందజేసి అభినందించారు. రాఘవ రాజుపురంలో సర్పంచ్ ఆర్వీ రమణ సుకుమార్ రెడ్డికి శాలువా కప్పి గజమాలవేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కెక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఉల్లగట్టుపోడు శిద్దయ్య, ఎంపిటిసి రాజా సుకుమార్ రెడ్డి కి శాలువాకప్పి గజమాలవేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు జీవించి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జెడ్పీటిసి రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, రాజంపేట డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, ఎంపిటిసి రౌఫ్, ఆంజనేయులు, సింగమాల రాజగోపాల్, నరసరాంపేట వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా, దామర్ల సిద్దయ్య, మారెళ్ల చందు, కరీముల్లా, నగిరిపాటి మణి,దామర్ల గణేష్ తదితరులు పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

పుణ్యవతి హెూటల్ వద్ద టీ తాగిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలోని మదన పల్లి రోడ్డు షాదిమహల్ ఎదురుగా పుణ్య వతి టిఫిన్ సెంటర్ దగ్గర కేజీన్ రెడ్డిభాష పిలుపు మేరకు టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అందరితో కలిసి టీ తాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇలా అభిమానులతో కలవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్త పరిచారు. ఒక్క ఫోన్ కాల్ తో తమ పిలుపుమేరకు ఇక్కడికి రావడంపై ఇందిరానగర్, సుధాసుధీర్ వీధి,శ్రీనివాస్ నగర్ చెందిన టీడీపీ కార్యకర్తలు, అభిమానులు కిషోర్ కుమార్ రెడ్డి రాకతో హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ప్రసాద్ రాజు,శివప్రసాద్ రాజు, శ్రీరాములు, రాజేంద్ర, నాగరాజా,రాజన్న, శ్రీకాంత్,గురునాథ్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం: ఎమ్మెల్యే నవాజ్‌బాషా

విశాలాంధ్ర-మదనపల్లి: టిబి వ్యాధి గ్రస్థులు మందులతో పాటు సమతుల్యత ఆహారాన్ని తీసుకొంటే టిబి వ్యాధి తొందరగా నయం అవుతుంది అని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా టిబి వ్యాధి గస్థులకు సూచించారు. జిల్లాలో టీబీ కోసం చికిత్స పొందుతున్న వారికి బలవర్థకమైన ఆహారాన్ని అందించేందుకు "ని-క్షయ్ మిత్ర" గా ద్వారా దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని ప్రజలకు, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు బాధ్యత గా మానవతా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. జిల్లా ఆసుపత్రి నందు నిర్ధారిత టిబి రోగులకు వారి సమ్మతితో జిల్లా సహకారంతో పౌష్టిక ఆహార పదార్థాలను ఎమ్మెల్యే నవాజ్ బాషా మెడికల్ సూపర్ డినెంట్, డాక్టర్ల్ లు , దాతల చేతుల మీదగా పేషంట్ లకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి డాక్టర్ లు డా.పాల్ రవికుమార్ , డా.రామూర్తి నాయక్ , డా.ఆంజనేయులు టిబి మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్ , జిల్లా ఆసుపత్రి వైద్యులు , నర్సింగ్ సిబ్బంది, టిబి విభాగం మదనపల్లి సిబ్బంది దయాలన్, ప్రభాకర్ , సుశీల, వనజ కుమారి, జ్ఞాన తిలగం పాల్గొన్నారు.

మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : తిరుణాల మహెూత్సవంలో భాగంగా పెద్దమాదిగపల్లెలో వెలసిన మాతమ్మ ఆలయంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు యర్రపురెడ్డి జయమ్మ శనివారం ప్రత్యేక హెూమాలు, పూజలు అభిషేకాలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ 3రోజుల పాటు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

గొర్రెల దొంగలపై కేసు నమోదు

విశాలాంధ్ర-కలికిరి : గొర్రెల దొంగత నానికి నలుగురు దొంగల ఫలయ త్నం, యజ మాని లేవడముతో ఒక గొర్రెతో పరారు, కేసు నమోదు. కలికిరి మండలము, పత్తేగడ పంచాయతీ, పల్లవారిపల్లికి చెందిన మల్లికార్జున, అతని భార్య అరుణ గొర్రెలు మేపుకొంటూ జీవనము చేస్తున్నారు. 19-05-2023 తెల్లవారు జామున 2 %గావీ% గంటలపుడు వారు ఎప్పటిలాగానే తమ గొర్రెల దొడ్డి వద్ద నిద్రిస్తుండగా, అలికిడి రావడముతో లేచి చూడగా, తమ గొర్రెల దొడ్డిలో ఎవరో నలుగురు వ్యక్తులు వుండి, మందలోని గొర్రెలను పట్టుకుంటూ వుండగా వారిని చూచిన భార్యా భర్తలు గట్టిగా కేకలు వేయడముతో, దొంగలు హడావిడిగా గొర్రెల మందలో నుండి ఒక గొర్రెను ఎత్తుకొని పారిపోతుండగా, మల్లికార్జున మరియు గ్రామస్తులు వెంటబడిననూ, దొంగలు తన గొర్రెతో పాటు ఒంటిల్లు వైపు చీకట్లో పారిపోయినట్లు, ఫిర్యాది మల్లికార్జున ఇచ్చిన ఫిర్యాదు పైన వాయల్పాడు ఇంచార్జి %జ×్రా%.నాగేంద్ర ఆదేశాలపై కలికిరి పోలీస్ స్టేషన్ మధుసూదనాచారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహమ్మద్ అలీ కుటుంబాన్ని పరామర్శించిన కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కూతవేటుదూరంలో ఓదుండగుడు మృతుడు మహమ్మద్అలీ నిద్రిస్తుం డగా బైటికి పిలిచి పొడిచి చంపిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరుపట్టణం బాలాజీ నగర్ చేరుకొని మొహమ్మద్ అలీ మృతు దేహాన్ని చూసి చలించి పోయారు.మృతుడు మహుమ్మద్అలీ కు ముక్కుపచ్చలారని చిన్నచిన్న బిడ్డలు ఉండడం,మహుమ్మద్ అలీ మృతిచెందడం బాధాకరమని అన్నారు.కిషోర్ కుమార్ రెడ్డి మృతుదేహాన్ని చూడడానికి రావడంతో మృతుడు మహుమ్మద్ అలీ కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కిషోర్ కుమార్ రెడ్డితో పాటు పీలేరు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రాయచోటి - వేంపల్లి రహదారి మార్గంలోని మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అర్చకులు వెంకట నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించారు. రామాపురం రోడ్డు మార్గంలోని గద్దగుండ్ల రాచపల్లి సమీపంలోని నామాల గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని రెడ్డివారిపల్లి రోడ్డు మార్గంలోని విశ్వభారతి హై స్కూల్ సమీపంలో పోసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు హరీ స్వామీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని నులివీడు గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల ఆది,సోమవారం జరగనున్నదని నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా మొలకల పౌర్ణమి తర్వాత వచ్చే అమావాస్య రోజు చేసే పుట్ట పూజతో అమ్మవారిని ఊరేగించడం ప్రారంభిస్తారు.ఆ తర్వాత రెండు రోజులు వివిధ పల్లెల్లో అమ్మవారి మూలవిరాట్ ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.ఆయా పల్లెల్లోని ప్రజలు ఊరేగింపుగా వచ్చిన అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. ఆదివారం రాత్రికి అమ్మవారికి చాందిని బండ్లు,కోలాటాలు, భజనలు ఆర్కెస్ట్రా,బాణాసంచా మొదలైనవి ఏర్పాటు చేయనున్నారు.సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక బోనాలు కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.

జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 22 న జరగబోయే ఉమ్మడి కడప జిల్లా పరిషత్తు సర్వ సభ్య సమావేశం నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు అయినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు అందరూ సర్వ సభ్య సమావేశం పనుల మీద నిమగ్నమై ఉన్నందున స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ, మండల, డివిజన్లలో యధావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా జేసిగా పర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌గా పర్మాన్ అహ్మద్ ఖాన్ నియమితుల య్యారు. ఈ మేరకు సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డి శనివారం జారీ చేసిన బదిలీ ఉత్తర్వులలో పేర్కొన్నారు. రాజంపేట సబ్ కలెక్టర్ పనిచేస్తున్న పర్మాన్ అహ్మద్ ఖాన్ ను బదిలీపై జిల్లా జెసిగా నియమించారు.

సుందరమైన రహదారులను నిర్మించడమే లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామాలలో సుందరమైన రహదారులను నిర్మించడమే లక్ష్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలంలోని మల్లూరు- మోటకట్ల రోడ్డు నుండి బంగారు వాండ్లపల్లె కు రూ 5 లక్షల సీఎండిఎఫ్ నిధులుతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, దేవనాథ రెడ్డి లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోం దన్నారు. సమస్యలపై ఆరా తీసిన శ్రీకాంత్ రెడ్డి: చిన్నమండెం మండ లంలోని పలు గ్రామాల సమస్యలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి లు ఆరా తీశారు.స్థానిక గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ రెడ్డి,ఎంపీటీసీ శ్యామ్ చంద్ర,వైస్ ఎంపిపి ఎజాస్ అలీ ఖాన్, కాంట్రాక్టర్ మేఘ నాథ్ రెడ్డి,కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ,జిల్లా విజిలేన్స్ మానిటరింగ్ సభ్యుడు చుక్కా అంజనప్ప,ఉప సర్పంచులు పెద్ద రెడ్డెప్ప రెడ్డి,సుదర్శ న్ రెడ్డి,మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి,రహిమాన్ ఖాన్,డీలర్ రమణ, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, సంబేపల్లె మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, పి ఆర్.జె.ఈ హర్షవర్ధన్ రెడ్డి,వైఎస్సార్ సీపీ నాయకులు రామి రెడ్డి,చంద్ర రెడ్డి,రమేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి,ముని రెడ్డి,ఆనంద్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, రామాంజులు ,వెంకటరమణ (జేసీపీ)చంద్ర,బాస్కర్,సాధిక్,సహదేవ, పాల్గొన్నారు.

విద్యార్థి రోనింగ్ సంజయ్ ఆలిండియా పాదయాత్ర

విశాలాంధ్ర- రామాపురం : పాద యాత్ర ద్వారా రాష్ట్రాల్లో జరుగుతున్న సమాచారం తెలుసుకుంటూ ఆల్ ఇండియా మొత్తం పాదయాత్ర చేసుకుంటూ వెళ్తుంటానని ఉత్తర ఖండ్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రొనింగ్ సంజయ్ అన్నారు. మండలంలోని దర్గా రోడ్డు సమీపం లో శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరకాండ రాష్ట్రం నుంచి పాదయాత్ర చేసుకుంటూ తెలుగు రాష్ట్రాల మీదుగా కర్ణాటక. కేరళ. తమిళనాడు. మీదుగా ఇతర రాష్ట్రాల్లో ప్రయాణం చేస్తూ ఆల్ ఇండియా మొత్తం పాదయాత్ర ద్వారా రాష్ట్రాల్లో జరుగుతున్న సమాచారాన్ని తెలుసుకుంటూ ఉత్తరకాండ చేరుకుంటానన్నారు.

బండపల్లె రైతు భరోసా కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రామాపురం : జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రామాపురం మండలంలోని బండపల్లె లో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర నూతన భవన ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గడికోట జనార్దన్ రెడ్డి, మాసన వెంకట రమణ, కృష్ణారెడ్డి, కర్ణపు విశ్వనాధ రెడ్డి, రవిశంకర్ రెడ్డి(బాబు), బాబు, సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, కదిరయ్య, పెద్దిరెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ, సర్పంచ్‌లు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, రామాంజులు, మునీర్, ఆంజనేయులు, రఘు, ఆంజనేయ లు, నాయకులు జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి చిన్న నరసింహులు, సూరం వెంకట సుబ్బారెడ్డి, రెడ్డి బాబు రెడ్డి, కోటిరెడ్డి, బయారెడ్డి, లక్ష్మయ్య, బసిరెడ్డి, రవీంద్రా రెడ్డి, రాజారెడ్డి, నరసింహులు, రామచెన్నారెడ్డి, రాజశేఖర్ రెడ్డ్, మురళీ మోహన్ రెడ్డి, రెడ్డెయ్య రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సరిలేరు.. నీకెవ్వరు..

సేవాగుణంలో నీవే రారాజు - ప్రజల కష్టసుఖాలలో మమేకమవుతున్న మనసున్న మారాజు
చంద్రబాబు సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం
నియోజకవర్గంలో విస్తృత పర్యటన- 'విశాలాంధ్ర'తో.. చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తి అక్షర సత్యం. నాయకుడంటే నడిపించే వాడే కాదు.. ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న వాడే నిజమైన నాయకుడు. అటువంటి మంచి మనసున్న ప్రజా సేవకుడు చమర్తి జగన్మోహన్ రాజు అని చెప్పడంలో సందేహం లేదు. ప్రముఖ విద్యాసంస్థల అధినేతగా, రాజకీయ నేతగా నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి. పేద ప్రజానీకానికి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలపై నేతల సైతం ఫిదా అవుతున్నారని చెప్పడంలో సందేహం లేదు. ఒకవైపు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నేతగా కార్యకర్తలతో కలిసి గ్రామాలలో పర్యటిస్తూనే మరోవైపు ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం అందిస్తూ మనసున్న మహారాజుగా, ప్రజా సేవకుడిగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడు. అధినేత చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువె ళ్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రన్న పాలనను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిది.

రాజంపేట నియోజకవర్గ కేంద్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని స్థానికులకు తెలియజేస్తూ మండలాల లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అంతేకాకుండా క్యాడర్ బలోపేతానికి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, పార్టీ కార్యక్రమాలలో కలుపుకుంటూ వారితో కలిసి గ్రామాలలో పర్యటిస్తూ చమర్తి జగన్మోహన్ రాజు నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమై స్థానికులు ఎవరికైనా కష్టం ఉందని తెలిస్తే తనవంతు సాయం అందిస్తూ రాజకీయాలకు అతీతమైన సేవలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు.

పార్టీకి వీర విధేయుడు చమర్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అడుగులో అడుగులు వేస్తూ ప్రతిరోజు రాజంపేట నియోజకవర్గంలో ఏదో ఒక మండల పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు సొంత నిధులను ఖర్చుపెట్టి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మొదటి నుండి సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అన్న విలువలతో కూడిన రాజకీయానికి కట్టుబడి నేడు చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా చమర్తి జగన్మోహన్ రాజు అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ప్రజల్లో నెలకొని ఉంది. ప్రముఖ విద్యావేత్తగా, నియోజకవర్గ సీనియర్ నాయకుడిగా నియోజకవర్గ వర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో టిడిపి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, అభిమానుల మనసులో చెరగని ముద్ర వేసి అందరివాడిగా మారిపోయారు.

మనసున్న మారాజు జగన్మోహన్ రాజు: నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి సామాన్యుడిని, ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ..ఓర్పుతో, సహనంతో వారి సమస్యలు వింటూ సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులతో, కార్యకర్తల సమన్వయంతో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి యువత క్రీడల్లో రాణించేలా వారిని ప్రోత్సహించేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

నియోజకవర్గంలో పెరుగుతున్న ఆదరణ: రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి, వీరబల్లి, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, రాజంపేట మండలాలలో ప్రజల్లో రోజురోజుకు చమర్తి జగన్మోహన్ రాజు పట్ల ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ఆయా మండలాలలో కార్యకర్తలతో కలిసి గ్రామాలలో పర్యటిస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి మండలంలో ముస్లిం మైనారిటీలకు చంద్రన్న రంజాన్ తోఫా అందజేసి నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపాడు. స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా వికలాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తన వంతు సహాయంగా బట్టలను పంపిణీ చేసి నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఇలా ప్రతి మండలంలో సేవా కార్యక్రమాలను నిర్వహించి తనకంటూ ఓ ప్రత్యేక మైన గుర్తింపు పొందారు.

భవిష్యత్తు అధినేత చేతుల్లోనే: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే రాజంపేట నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, తన భవిష్యత్తు ఆయన చేతుల్లోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధినేత నోటి నుండి నీ భవిష్యత్తు నాదే ప్రజల్లోకి వెళ్ళు అనే మాట రావడంతో నాలో నమ్మకం రెట్టింపు అయిందన్నారు. ఊహ తెలిసినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగానే కలిసి పార్టీ కోసం పనిచేయడం జరుగుతోందన్నారు. అధినేతపై నాకు ఉన్న విశ్వాసంతోనే 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట కేంద్రం నుండి పోటీ చేయడానికి ప్రజల ముందుకు వెళ్లడం జరుగుతోందన్నారు. నియోజకవర్గ ప్రజలు కూడా ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

మూడు రోజుల్లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- వచ్చే నెల 20 లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి
- వచ్చే వారం విజిట్ చేస్తా ఆలోగా పనుల పురోగతి కనిపించాలి
- పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్ గిరీషా

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని పులపుత్తూరు ఎస్సీ కాలనీలో మూడు రోజుల్లో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శనివారం రాజంపేట మండలం పులపుత్తూరు అరుంధతివాడ, హరిజనవాడ ఎస్సీ కాలనీలో ఇళ్ల నిర్మాణాలు పురోగతిని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజల ద్వారా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైప్లైన్, ట్యాప్, స్ట్రీట్ లైట్ కనెక్షన్ వచ్చే శనివారం కల్లా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. గుడారాలు వేసుకుని ఉన్న 20 మంది ఇల్లు వచ్చే నెల 20 తేదీలాగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ కాలనీలో మూడు రోజుల్లో కరెంటు సౌకర్యం ఇవ్వాలని సూచించారు. వారం లోపల స్మశానం స్థలం చూపించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అలాగే పిల్లలు ఆడుకోవడానికి రెండు ఎకరాల ఆటస్థలం కేటాయించాలన్నారు. దేవాలయం నిర్మాణం కోసం స్థల కేటాయింపు చేయాలన్నారు. ఇంకా ఇంటి పట్టాలు ఇవ్వకుండా ఉన్నవారికి శనివారంలోగా ఇవ్వాలన్నారు. వచ్చేవారం ఈ గ్రామాన్ని సందర్శించి భూ సమస్యల పైన సమావేశం నిర్వహించి పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ఒక నెలలోగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా ఎన్ని ఇల్లు పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పూర్తి కావాలి, నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీరియస్ గా తీసుకొని పనులు వేగవంతం చేయా లన్నారు. వచ్చేవారం మళ్లీ ఈ లేఔట్ సందర్శిస్తానని, ఆలోగ పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ గారి వెంట రాజంపేట సబ్ కలెక్టర్ ఫార్మెన్ అహమ్మద్ ఖాన్, గృహ నిర్మాణ శాఖ పిడి శివయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్న కుమార్, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో పాటు తహశీల్దార్ సుబ్రహ్మ ణ్యం రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం

విశాలాంధ్ర -రాజంపేట: ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను శనివారం రాజంపేటలో ఆయన అభిమాన సంఘం అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు చివరగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలకు సంబంధించి కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు ఎన్టీఆర్ కేశవ, చంద్రబాబు, హరికృష్ణ అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ఇన్‌చార్జిగా పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: బిజెపి భారతీయ జనతా పార్టీ నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జిగా రాజంపేటకు చెందిన పోతు గుంట రమేష్ నాయుడు ఎంపికయ్యారు. భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన గన్నవరంలో జరిగిన సమావేశంలో రాజంపేటకు చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడుని నంద్యాల పార్లమెంటు జిల్లాకు ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి అదనపు బాధ్యతలను పోతు గుంటకు బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు సోము వీర్రాజు అప్పగిం చారు. పోతు గుంట రమేష్ నాయుడు విద్యార్థి నాయకుడిగా అనేక సంవత్సరాలు ఏబీవీపీలో పనిచేశారు. అనంతరం రాజంపేట అసెంబ్లీ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. బీజేపీ పార్టీ తనపై నమ్మకంతో నంద్యాల జిల్లా ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించి నందుకు రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే పార్టీ పటిష్టతకు పనిచేసి పార్టీ విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తానని పోతు గుంట రమేష్ నాయుడు ఈ సందర్భంగా మీడియా తెలిపారు. రమేష్ నాయుడు నంద్యాల బిజెపి పార్లమెంట్ ఇన్చార్జిగా నియామకం కావడం పట్ల పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలపై జగన్ రెడ్డి కరెంటు కోతలు..చార్జీలు బాదుడే ..బాదుడు

- సీఎం జగన్ రెడ్డికి సవాల్ విసిరిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు

విశాలాంధ్ర -రాజంపేట:గత దివంగత మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుత తిక్క ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ల చేతగాని తనం వల్ల రాష్ట్రంలో డిస్కంలు దివాలా తీసాయి. దీంతో ఊపిరి తిప్పుకోలేక తిక్క ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పదవి చేపట్టినప్పటి నుంచి టారీఫ్ ల కుదింపు, స్లాబుల మార్పు ,ఫిక్స్ చార్జీలు, అదనపు డిపాజిట్లు, అదనపులోడు ఎసిడిల పేర్లతో ఇప్పటివరకు రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ఇటు ప్రజలు అటు రైతులు విద్యుత్ వినియోగదారులపై రూ.57.18 కోట్ల అదనపు భారం మోపి వారి నడ్డి విరిచి వారిని ఎప్పటికీ కోలుకో లేకుండా చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయుడు దుయ్యబట్టారు. శనివారం సాక్షి దినపత్రికలో రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవంటూ ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ సాక్షి పత్రికను చూపిస్తూ రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 11 కెవి 220 కెవి తదితర సబ్ స్టేషన్ లకు వెళ్లి రికార్డులను పరిశీలిద్దాం, అక్కడ రికార్డుల్లో కోతలు విధించలేదని ఉంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దీనికి సిద్ధమేనా?అని ఆయన సవాల్ విసిరారు. సాక్షి దినపత్రికలో అన్ని నిజాలే రాస్తామని మిగిలిన అన్ని పత్రికల్లో అబద్ధాలే రాస్తారని జగన్ రెడ్డి తల్లి విజయమ్మ ఇటీవల చెప్పింది అన్నారు. కావాలంటే పేపర్ పైనే సత్యమేవ జయతే ఉంటుందని కూడా చెప్పారు. ఇప్పుడు జగన్ రెడ్డి తల్లి విజయమ్మ ను అడుగుతున్నాను పేపర్ పైన సత్యమేవ జయతే అని రాసుకొని ఆ దినపత్రికలో నిత్యం అన్ని అసత్యాలు ప్రచురిస్తూ ప్రజలను మభ్యపెట్టడం ఎంత మాత్రము సబబు కాదమ్మా అని ఆయన తెలిపారు. నిత్యం సాక్షి పేపర్లో అసత్య కథనాలు ప్రచురితం అవుతున్నాయి దీనికి మీ సమాధానం ఏమిటి అని ప్రశ్నించారు. సైకో ముఖ్యమంత్రి కమిషన్ల కోసం కరెంటు కృత్రిమ సమస్య సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ అయిన శిరిడి సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ 60000 ధర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కు 1.30 లక్షలు వెచ్చించి ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా 18 వేల రూపాయలు ఉన్న స్మార్ట్ మీటర్ ను రూ.30000 కొనుగోలు చేస్తూ 12వేల కోట్ల రూపాయలు కమిషన్లు జగన్ రెడ్డి కొట్టేస్తున్నాడని ఆరోపించారు. తండ్రి వైయస్ఆర్ చేతగానితనం వల్ల యూనిట్ ధర రూ.16 లకు కొని డిస్కంలను రూ.6600 కోట్లు నష్టాల్లోకి నెట్టిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిది అని ఆరోపించారు.ఆయన నిర్వాహకం కారణంగా బ్యాంకులో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఈరోజు డిస్కములు దివాలా తీసాయని విమర్శించారు. విద్యుత్ సంస్థలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం సోలార్ విండో పవర్ను కొనుగోలు చేయకుండా కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో యూనిట్ కు పది రూపాయలకు పైగా కొంటూ రోజుకు పది కోట్లు భారం మోపుతున్నారని తెలిపారు.అసలు థర్మల్ పవర్ స్టేషన్లో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్తును ఉత్పత్తి చేయడం లేదని విమర్శించారు. ఎన్టిపిఎస్‌లో బ్రేక్డౌన్ కారణంగా ఆరు యూనిట్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, కేవలం ఒక్క యూనిట్లో మాత్రమే ప్రస్తుతం ఉత్పత్తి జరుగుతుందని చెప్పారు.మొత్తం 1760 మెగావాట్లుగాను ప్రస్తుతం కావాల్సి ఉండగా, కేవలం 500 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. కమిషన్ల కోసం తన బినామీ కంపెనీలైన శిరిడి సాయి హిందూజాలకు దోచి పెడుతూ విద్యుత్తు రంగాన్ని సర్వనాశనం చేశాడని ఆరోపించారు. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ హెచ్ ఎన్ పి సి ఎల్ నుంచి విద్యుత్తు కొనుగోలు చేయకుండానే స్థిరచార్జిల పేరుతో ఆ కంపెనీకి రూ 2834 కోట్లు చెల్లించాలని తిక్క ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించిందని విమర్శించారు. తగినన్ని బొగ్గు నిలువలు ఉంచకుండా బహిరంగ మార్కెట్లో అధిక ధరల విద్యుత్తు కొనుగోలు చేస్తూ వినియోగదారుల నడ్డి విరుస్తూ వారిని కోలుకోలేకుండా చేస్తున్నాడని తెలిపారు. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రి ఉత్పత్తి చేస్తే చంద్రబాబు నాయుడు ఒక్కరే 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారని గుర్తు దేశంలోనే మొదటిగా ఆశయాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను కర్నూల్ లో స్థాపించి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధికమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పేరు తెచ్చుకున్నారని చెప్పారు. రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్తు లోటును వంద రోజుల్లో అధికమించిన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు నాయుడు అని తెలిపారు. అదేవిధంగా మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు విక్రయించి లాభాలు సాధించిన ఘనత చంద్రబాబు దేనని గుర్తు చేశారు. ప్రస్తుతం జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సెంట్రల్ గవర్నమెంట్ స్టేషన్స్ సిజిఎస్ కొనుగోలు ఎందుకు నిలిపివేసివేరని ప్రశ్నించారు. ప్రస్తుతం విచ్చలవిడిగా రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తూ పైగా కోతలు లేని కరెంటు ఇస్తున్నామని సాక్షిలో కథనాలు రాయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. వెంటనే తిక్క ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన సైకో పద్ధతి మార్చుకొని రాష్ట్ర ప్రజలకు రైతులకు కోతలు లేని కరెంటును తక్కువ ధరలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోలు అవినీతిపై ఒప్పందాల పైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జిలను వెంటనే తగ్గించాలని అవినీతి కోసం రైతుల మోటార్లకు బిగిస్తున్న మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ సుధాకర్, మండల అధ్యక్షుడు గన్ని సుబ్బ నరసయ్య నాయుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో ఘనంగా 25వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం ఘనంగా 25వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎ విభీషణ శర్మ, డైరెక్టర్ అన్నమాచార్య ప్రాజెక్టు, తిరుమల-తిరుపతి దేవస్థానం మరియు రాజంపేట డీఎస్పీ వి.ఎన్.కె చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని కావున విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, కావున వారి కష్టాలను గమనించి విద్యలో రాణించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. చెడు అలవాట్లకు బానిసకాకుండా ఉన్నత భావాలను అలవరుచుకోవాలన్నారు. కొద్దికాలం కష్టపడి చదివితే జీవితకాలం సుఖంగా జీవించవచ్చని, ఈ విషయాన్ని ప్రతి ఒక విద్యార్థి గమనించి విద్యలో పట్టు సాధించాలన్నారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికోసం తమ కళాశాలలో అన్ని వసతులను ఏర్పాటు చేశామని, కావున విద్యార్థులు కళాశాల అందించే వసతులను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యను అందించడం జరుగుతుందని, అలాగే క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితులలో క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కావున విద్యార్థుల విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

25వ తేదీన ఛలో అమరావతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డిబాబు ఆదేశాల మేరకు చలో అమరావతి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామని బి.సి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అసెంబ్లీ ముట్టడి ఈనెల 25వ తేదీన ప్రతిఒక్కరు వచ్చి మన ఉద్యోగాలు మనకు ఇవ్వాల్సిందే అనే నినాదాలతో చలో అమరావతి కార్యక్రమంలో పాల్గొని మన డిమాండ్ల కోసం ముట్టడిని జయప్రదం చేయాలని తెలిపారు. బి.సి. కార్పొరేషన్ నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం బి.సి ఫెడరేషన్ ఏర్పాటు చేసి బి.సి లను విభజించి పాలించిన రాష్ట్ర ప్రభుత్వం. బి.సి ఫెడరేషన్ చైర్మన్లను తక్షనమే రాజీనామ చేయాలి. నిరుద్యోగభృతి నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం బి.సి పేద విద్యార్థులకు విదేశీ విద్యకు దూరం చేసిన రాష్ట్ర ప్రభుత్వం గత 4ఏళ్లుగా బి.సి కార్పొరేషన్ కు నిధులు లేక చిన్న తరహా వ్యాపారస్తులకు సబ్సిడి లోన్లు ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిగ్రీలు కంప్లీట్ చేసుకొని దాదాపు గా కొన్ని వేల మంది కళాశాలల నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. కనుక నిరుద్యోగులకు సమాధానం చెప్పవలసిన రాష్ట్ర ప్రభుత్వం. గత నాలుగ సంవత్సరాలలోనే ఒక్క గ్రామ సచివాలయం వాలంటీర్ ఉద్యోగం తప్ప ఏ ప్రభుత్వ కార్యాలయములోను ఎందుకు ఖాళీ అయిన స్థానాలలో భర్తి చేయటం లేదు.ఒక్క ఫ్యాకటరీ గాని ఆంధ్రప్రదేశ్కు రాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. చేనేత కార్మికులకు సబ్సిడిపై రా మెటీరియల్ అందజేయాలి. మార్కెట్ సపోర్ట్ ప్రైజ్ ఇవ్వాలి. సిల్క్ రాయితి సబ్సిడి స్కీమ్ పునరుదించాలి. చేనేత కార్మికులకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. కూలి మగ్గం మరియు చేనేత అనుబంధం కార్మికులందరికి నేతన నేస్తం ఇవ్వాలి. చేనేతకు జి.యస్.టి ఎత్తి వేయాలి. చేనేత సహకార సంఘాలకు పావల వడ్డి త్రిఫ్ట్ పందు నూలు సబ్సిడి రిబేటు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలం కేటాయించి వారికి ఇండ్లు నిర్మించాలి. ఈ మధ్య కాలంలో అకాలంలో మరణించిన చేనేత కార్మికుల కుంటుబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం మణికుమార్, నగర ఉపాధ్యక్షులు యూసఫ్ భాష, జేమ్స్ పాల్గొన్నారు.

ఇంటింటికి రేషన్ పథకం

బ్రహ్మంగారి మఠంలో మూతపడినట్లేనా?

- అధికారుల పర్యవేక్షణ లోపంతో లబ్దిదారులకు అందని బియ్యం
- కోతలో 2కేజీల బియ్యం కోతకోస్తున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ పథకం బ్రహ్మంగారి మఠంలో మూత పడినట్లు కనబడుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల లబ్దిదారులకు బియ్యం సరిగా అందడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. అదేవిధంగా తూకంలో రెండు కేజీల బియ్యం కోతకోస్తున్న కూడ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులకు తెలిపినా కూడ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని లబ్దిదారులు వేడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వాహనాలు ఏర్పాటుచేసి ఇంటిటికి రేషన్ పథకాన్ని మొదలు పెట్టింది. ఈ పథకం 5సంవత్సరాలు కాకమునుపే బ్రహ్మంగారి మఠం మండలంలోని కొన్ని పంచాయతీలలోని గ్రామాలలో లబ్దిదారులకు బియ్యం అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ విశయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడ వారు చెప్పే సమాధానం విని నిర్ఘాంత పోవలసి వస్తుంది. తహసీల్దార్ కానీ, ఆర్ఐ కాని మండలంలో ఎన్ని వాహణాలు ఎప్పుడు ఎక్కడా పని చేస్తున్నాయో కూడ తెలియకుండా కనీసం అవగాహణ లేకుండా సమాధానం చెబుతున్నారు. కావున బ్రహ్మంగారి మఠం మండల ప్రజాప్రతినిధులు అయిన ఈ విశయంపై దృష్టి సారించి ప్రజలకు బియ్యం సకాలంలో అందించేవిధంగా అధికారులకు సూచనలు చెయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రెడ్డి సామాజిక సేవా సంఘం లో జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి స్థానిక మండల కేంద్రంలోని ధరణి హొటల్ యాజమాన్యం పులి సత్యనారాయణ రెడ్డి, సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో గజ్జె వారి పల్లి టీ. తాతిరెడ్డి, మనవడు చిరంజీవి చేతస్ కుమార్ రెడ్డి బర్త్ డే సందర్భంగా, ఈరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు ధరణి హొటల్ ఆవరణలో అందరి సమక్షంలో కేక్ కట్ చేసి, పిల్లలకు అందరి ఆశీస్సులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక సేవా సంఘంలో సమస్యలు పరిష్కరించడంతోపాటు జన్మదిన కార్యక్రమాలు కూడా జరుపుకోవాలని సంతోషాన్ని ఆనదాయకాన్ని 10 మందికి పంచడమే సమాజ సేవ అని ఇలాంటి కార్యక్రమాలు కూడా సమాజనికి ఆహ్లాదపరమైన ఆనందాన్ని కలిగిస్తాయని ఈ సందర్భంగా సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అడ్వకేట్ రాంప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సహదేవ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

విశాలాంధ్ర- నిమ్మనపల్లి: రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ డిమాండ్ చేశారు క్షేత్రస్థాయిలో విలేకరులతో మాట్లాడుతూ నిన్న మొన్న గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం కింద ఎమ్మెల్యే స్థానిక అధికారులు గ్రామంలో పర్యటించే పథకాలు వస్తున్నాయని విచారించారని నిజానికి పథకాలు గత ప్రభుత్వంలో నుండి వస్తున్నాయని కొత్తగా ఈ గ్రామంలో చేసిందేమీ లేదని ఉన్న పింఛన్లను 36 మందికి తీసేసారని అదేవిధంగా కార్డులు కూడా తొలగించారని ఆరోపించారు గత ప్రభుత్వంలో శాంక్షన్ చేసిన ఇండ్లను బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ముఖ్యంగా మైనారిటీ సోదరులకు శాంక్షన్ చేసిన ఇళ్ళకి ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు ఇరిగేషన్ కు ఆధారంగా ఉన్న ముసలి న్యాయం చెరువు పారకాండ చెరువు పెద్ద చెరువు కాలువలు దుస్థితిలో ఉన్నాయని పెద్ద చెరువు కాలువకు శాంక్షన్ చేయాలని మాచిరెడ్డి గారి పల్లి ప్రజలు ఆయకట్టు రైతులు ఎంపీ మిథున్ రెడ్డి గారికి మూడు సంవత్సరాల క్రితం విన్నవించారని మిథున్ రెడ్డి గారు కూడా ఎస్టిమేషన్లు వేయమని అధికారులు ఆదేశించారని కానీ ఇంతవరకు అది పని ప్రారంభం కాలేదు అని చెప్పారు గత ప్రభుత్వంలో ఒక కోటి 20 లక్షలతో రాచవేటి వారి పల్లి వద్ద చెక్ డాం శాంక్షన్ చేయడం జరిగిందని దానివలన చుట్టుపక్కల పల్లెలకి భూగర్భ జలాల పెంపొందించి గోర్లు పుష్కలంగా ఉండేవని గత రెండు సంవత్సరాల ముందు వరదలకు పక్కన ఉన్న మట్టి కొట్టుకుపోయి చెక్ డాం నిరుపయోగంగా ఉందని ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదని వర్షాలు స్టార్ట్ కాకముందే దానిని రిపేర్ చేయాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని చెప్పారు మేము సర్పంచ్లుగా ఆచార్లపల్లి మాచిరెడ్డి గారి పల్లి గొల్లపల్లి గుండ్ల బురుజు హరిజనవాడలకు కాలనీలు మంజూరు చేస్తూ కరెంట్ సౌకర్యం కల్పించే నీటి ట్యాంకులు కూడా కట్టడం జరిగిందని అధికారంలో ఉన్న జడ్పిటిసి భర్త రమణారెడ్డి వారి సొంత ఊరికే ఒక్క నీళ్ల ట్యాంకు కట్టాలని డిమాండ్ చేశారు.

రైతు మామిడి చెట్లు నాటి తీరుతాం

- సిపిఐ, జనసేన, ప్రజా సంఘ నాయకులు
- సామాన్య రైతులకు ఒక న్యాయం భూ బకాసురులకు మరొక న్యాయమా?
- కోట్ల రూపాయలు రెవిన్యూ అధికారులు చేతివాటం
- మండలంలో పెట్టిన సూచిక బోర్డులు ఎక్కడ

విశాలాంధ్ర-సుండుపల్లె : మల్లక్కగారిపల్లిలో పొలంలో మామిడి చెట్లను నరికి వేయడం దౌర్భాగ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్, జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖరం చాంద్, యువ నాయకులు దినేష్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులకు రెవెన్యూ అధికారులు తొత్తులుగా మారడం, తాతల కాలం నుండి ఉంటున్న భూములను ఐదు సంవత్సరాల మామిడి చెట్లను నరికివేయడం మండల ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతుల మామిడి చెట్లు నాటి తీరుతామన్నారు. సామాన్య రైతులకు ఒక న్యాయం బకాసురులకు ఒక న్యాయమా 110 ప్రభుత్వ సూచిక బోర్డులు పెట్టారు అవన్నీ ఈరోజేమైనట్టు అని ప్రశ్నించారు. భూకబ్జాదారులకు ఒక న్యాయం రైతులకు మరో న్యాయమా అంటూ ధ్వజమెత్తారు. బెస్తవారం మామిడి చెట్లు నాటే కార్యక్రమానికి రెతులు వేలాది తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఓబులేసు, రామ శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మహాదేవ.. రైతులు పాల్గొన్నారు.

మహమ్మద్ అలీని హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలి: సిపిఐ

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలో పెట్ట పగలే మహమ్మద్ అలీ అనే ముస్లిం యువకుడుని కిరాతకంగా హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారుఇంట్లో పెద్ద దిక్కు కోల్పోయిన మహమ్మద్ అలీ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.హత్యకు గల కారణలను పోలీసులు భయట పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పీలేరు పట్టణంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రక్తదానం..పుణ్యదానం: షైక్ షాహింషా

విశాలాంధ్ర-పీలేరు: రక్తదానం -పుణ్యదానమని మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ, వ్యవస్థాపక అధ్యక్షుడు షైక్ షాహింషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఒకరిని బతికించలేనప్పుడు ఒకరిని ఆదుకోలే నప్పుడు, ఒకరిని సంతోష పెట్టలేనప్పుడు, నువ్వు ఎన్ని కోట్లు సంపాదించినా వృదానేని కులం, మతం, వర్గం,వర్ణంతేడా లేకుండా చేసే దానమే రక్తదానమని తెలిపారు.మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు వాసి, తిరుపతి రుయా హాస్పిటల్ లో, అడ్మిషన్ లో ఉన్న వ్యక్తికి , ఎమర్జెన్సీ బ్లడ్ దొరకపోవడంతో మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు తెలియపరచగా వెంటనే స్పందించి కమిటీ సభ్యులు తిరుపతి రూయ హాస్పిటల్ కి వెళ్లి ఆ వ్యక్తికి పరామర్శించి, బ్లడ్ డొనేట్ చేయడం జరిగిందన్నారు.ఇందులో పాల్గొన్న మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ, వ్యవస్థాపక అధ్యక్షుడు షైక్ షాహింషా , మరియు, జనరల్ సెక్రెటరీ, షేక్ మోదీన్ భాష, (బుజ్జు)మరియు, టౌన్ ఇంచార్జ్ బోదేషా, అన్నమయ్య జిల్లా సెక్రెటరీ, సయ్యద్ బాషా, ట్రెజరర్, షాజహాన్ పాల్గొన్నారు.

వడగండ్ల వర్షం

సంఘమిత్ర ఇంటిపైపడ్డ విద్యుత్ తీగలు.. చెట్లు..

విశాలాంధ్ర-పీలేరు: శనివారం పీలేరులో ఏకధాటిగా కురిసిన వడగండ్లవానలో ఎల్బీఎస్ రోడ్డులో ఉన్న సంఘమిత్ర అన్నపూర్ణ ఇంటిపై విద్యుత్ తీగలు చెట్లు పెద్ద ఎత్తున్న విరుచుకుపడ్డాయి. సంఘమిత్ర ఇంటి పక్కనే ఉన్న విజయకుమార్ ఇంటి ఆవరణంలో భారీగా చెట్లు పెంచడంతో అవి విపరీతంగా పెరిగి వీచిన గాలుల వల్ల ఆమె ఇంటి పై ఆవరణములో రేకులు, గోడలపై పడ్డాయి. అంతేకాకుండా విద్యుత్ తీగలు కూడా పడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా సంఘమిత్ర అన్నపూర్ణ మాట్లాడుతూ పలు పర్యాయాలు ఇంటి పక్కనే ఉన్న విజయకుమార్ ఆవరణములో చెట్లు విపరీతంగా పెరగాయని దీంతో తమ ఇంటిపై ఎప్పటికైనా పడి నష్టం కలుగుతుందని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు గతంలో చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో వారు పట్టించుకోకపోవడంతో గురువారం కురిసిన భారీ వడగండ్ల వానలో విద్యుత్ తీగల తో పాటు చెట్లు కుప్పకూలడంతో పైరేకులు గోడ కుప్పకూలాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంగా ఎంపీ.మిద్దున్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ల దృష్టికి తీసుకెళ్ళానున్నట్లు ఆమె తెలిపారు.ఈ మేరకు సంబంధిత విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి విజయకుమార్ ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను పూర్తిగా నరికి వేసి విద్యుత్ తీగలు లేకుండా చూడాలని ఆమె తెలిపారు.

హైవే లో రోడ్డు ప్రమాదం

-పదేళ్ల బాలిక మృతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు -రాయచోటి జాతీయ రహదారి వద్ద గల హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం లో పదేళ్ల బాలిక మృతి చెందగా నలుగురు తీవ్రంగా గాయ పడిన సంఘటన పీలేరు మండ లంలో చోటు చేసు కుంది. స్థానిక సీఐ మోహన్ రెడ్డి కథనం మేరకు... కలకడ మండలం కొత్తగుడి బండ గ్రామానికి చెందిన . వెంకటేష్ కుటుంబం తిరుపతి లో కాపురం ఉంటున్నారు. ఆయన కుమారుడు. ఆంజనేయు లు(28) అక్కడే ఆటో నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు కుటుంబంతో కలిసి సొంత ఆటోలో శనివారం ఉదయం స్వగ్రామం బయలుదేరారు. పీలేరు - కడప మార్గం ముడుపులవేముల మలుపు వద్ద కడప వైపు నుంచి వచ్చిన కారు ఈ ఆటోను ఢీ కొంది. ఈ ప్రమాద ధాటికి ఆటో పల్టీలు కొట్టి నుజ్జునుజ్జై అయింది.ఆటోలోని ప్రయాణికులు రోడ్డుపై చెల్లాచెదరుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆంజనేయులు కుమార్తె యువచైత్ర(10) అక్కడే ప్రాణాలు విడిచింది. భార్య జ్యోతి(25), తల్లి రామలక్ష్మీ (55), చిన్న కుమార్తె సాత్విక (8), ఇతని అక్క.. కుమార్తె జ్ఞానశ్రీ(8) తీవ్రంగా గాయపడ్డారు. హైవేలో 108 వాహనం, పీలేరు బందోబస్తు వస్తున్న పోలీసు వాహనంలో క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతి చెందిన చిన్నారిని శవ పరీక్షల నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తుచేస్తున్నామని అన్నారు.